# రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**నవగీతం, ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీ లోని ప్రగల్లపల్లి గ్రామంలో బుధవారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి విక్రాంత్ స్థానిక మొరుమూరు సర్పంచ్ మడకం సుభద్ర ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ లోని రైతులకు రైతు బంధువిడుదల చేసినందుకు గానూ ఈయొక్క కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ..రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. అంతే కాకుండాతెలంగాణ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలు జమ చేయడం జరుగుతుందని,జూన్ 30న 20వేల రెండు కోట్ల రూపాయలు రైతుల ఖాతాలు జమ చేయడం జరిగిందన్నారు 25 లక్షల 30 వేల మంది రైతులకు 20వేల 671 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని రైతు పండించే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని ఆయన కొనియాడారు. రైతు సంక్షేమానికి బాటలు వేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు రైతులు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సర్పంచ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని మళ్లీ కూడా ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రైతుబంధు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకుఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈయొక్కకార్యక్రమంలో వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లడి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెన్నం ఎల్లయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షులు బోదబోయిన భరత్,నాగారం ఉప



సర్పంచ్ మందపాటి సుబ్బరాజు,ఎస్ కే.ఖాజావలి చిక్కుడు వెంకటేశ్వర్లు సుధీర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల తో విమర్శలకు సమాధానం

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**నవగీతం, రాయికల్ ప్రతినిధి:** రాయికల్ పట్టణంలో 5 కోట్లతో 16 లక్షల లీటర్ల ట్యాంక్,పైప్ లైన్ నిర్మాణంతో ప్రజలకు తాగు నీటి కొరత తీరనుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. అలాగే మండలంలో 6 పల్లె దవాఖానలు మంజూరు తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి.జగిత్యాల కు క్రికెట్ అకాడమీ ఆధ్వర్యం లో 50 కోట్ల తో 15 ఎకరాల్లో క్రికెట్ అకాడమీ మంజూరు,క్రీడా మైదానం,కోచ్ లు మౌలిక సదుపాయాల కల్పన క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ లో 4 జిల్లాలో హెచ్ సి ఎ క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మూడు జిల్లాలకు అనుగుణంగా టీజీ టి20 అదేవిదంగా గ్రౌండ్ ఏర్పాటు చేస్తారని అన్నారు. జిల్లాలో 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ నిర్మాణం అతి త్వరలో ప్రారంభం కానుందని అన్నారు.235 కోట్ల తో నిర్మించనున్న ఆసుపత్రి లో 460 పడకలు ఇతర కలుపుకొని మొత్తంగా 730 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానుంది.రాష్ట్రములో అతిపెద్ద దవాఖాన,అత్యధిక డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను నిర్మించడం జరిగింది.అత్యధిక ఎస్సీ సబ్ ప్లాన్,ఈజీఎస్ నిధులు జగిత్యాలకు మంజూరు అయ్యాయి అని విమర్శలకు చేసిన అభివృద్ధి సమాధానం అన్నారు. ఎమ్మెల్యే కక్ష సాధింపు రాజకీయాలు తెలియవని ప్రేమ,ఆప్యాయతతోనే నాయకులు ,ప్రజల నుండి అభిమానం పొందుతున్న అన్నారు.మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ అయింది అని వృత్తి విద్యా కోర్సులు తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాల స్థలం చల్గల్ లో సిద్ధంగా ఉంది.క్యాబినెట్ ఆమోదం తెలపడానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది అని అన్నారు.సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విదంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి చల్గల్ కేంద్రంగా సహజ వ్యవసాయం కోసం ప్రణాళికలు సిద్ధం చేశారని అందువల్లనే కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం విషయంలో జాప్యం అయిందని అన్నారు.ప్రజలు గమనించాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య

## జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము

**నవగీతం, రాయికల్ ప్రతినిధి:** గ్రామ స్థాయిలోని ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించడం సంతోష దాయకమని ఫలితంగా జగిత్యాల జిల్లాలో ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అన్నారు.రాయికల్ మండలం వీరాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.నూతనంగా 1 తరగతి లో నమోదైన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వీరాపూర్ గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఏఏపిసి సభ్యులు ఉపాధ్యాయులు దాదాపు ఎనభై మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడానికి చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.గ్రామస్థులు తమ గ్రామంలోని




బడిని కాపాడుకోవాలని అన్నారు.బడిలో పిల్లల సంఖ్య పెరిగితే ప్రభుత్వం నుండి అవసరమైన వసతులు సమకూరుతాయని తెలిపారు విద్య వ్యాపార సరుకు కాదని దేశ భవిష్యత్తు నిర్మించే పునాదని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తెలిపారు.నమోదైన పిల్లలను పాఠశాలకు సక్రమంగా పంపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు.మండల విద్యాధికారి యస్.రాఘవులు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విధంగా బోధన ఉంటుందని అన్నారు.పాఠశాలకు వాటర్ ఫిల్టర్,టి.వి.వంటి సదుపాయాలను స్వచ్ఛందంగా కల్పించిన పాఠశాల పూర్వ




ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డి ని అభినందించారు. గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్యవర్గ తీర్మానం మేరకు ముగ్గురు ప్రైవేటు ఉపాధ్యాయులను నియమించామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,తాట్లవాయి సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,ఆలూరు ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మయ్య,ఉప సర్పంచ్ నర్సారెడ్డి వార్డు సభ్యులు నీలి మమత గ్రామ పంచాయతీ సెక్రెటరీ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని దెబ్బతీసే 'వి.బి.జి.రామ్‌జీ' చట్టాన్ని రద్దు చేయాలి:

## కేంద్రం వైఖరిపై మండిపడ్డ మండల కార్యదర్శి పులి కృష్ణయ్య

**నవగీతం తల్లాడ ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వి.బి.జి. రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ?మండలంలోని అంజనాపురంలో జరిగిన కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పులి కృష్ణయ్య మాట్లాడుతూ.. 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడి మేరకు గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, వారి పని హక్కును కాపాడేందుకు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వి.బి.జి. రామ్‌జీ చట్టం పేరుతో ఆ పని హక్కును బలహీనపరిచే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.??ఉపాధి హామీలో ప్రవేశపెట్టిన ఫోటో మ్యాపింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.?నిత్యావసర ధరల పెరుగుదలకు అనుగుణంగా రోజువారీ కూలి వేతనాన్ని రూ. 600లకు పెంచాలి.?ఉపాధి హామీ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందేలా అమలు



చేయాలి.?ఈ సందర్భంగా ఆయన హెచ్చరిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తన పద్ధతిని మార్చుకోకపోతే, వ్యవసాయ కూలీలను పెద్దఎత్తున సమీకరించి, వి.బి.జి. రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు ఆందోళనలు, ఉద్యమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మన్నేపల్లి రామారావు, సేలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమతి మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య, భూక్య అంజయ్య, గండమాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**నవగీతం, జగిత్యాల:** జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపడుతున్న మరమ్మత్తు (సివిల్) పనుల పురోగతిపై బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే 7 కస్తూర్బా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, జిల్లా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# డా.జీజుల సత్యనారాయణ సత్కరించిన టి.జి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ ఖన్నా



**నవగీతం, హైదరాబాద్:**జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ముషీరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ జీజుల సత్యనారాయణ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర శాలువాతో ఘనంగా సత్కరించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ నిరుపేద గంగపుత్రులకు వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తూ గంగపుత్రుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని డాక్టర్ జీజుల సత్యనారాయణ గంగపుత్రను ఆయన కోరారు

# గ్రామీణ వైద్యులకు ఘన సన్మానం



**నవగీతం,ఇబ్రహీంపట్నం ప్రతినిధి** :ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ పోనుకంటి చిన్న వెంకట్, డాక్టర్స్ డే సందర్భంగా ఆర్.ఎం.పి, పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు,అలాగే పల్లె దవఖాన డాక్టర్స్ కు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పోనుకంటి వెంకట్,మాట్లాడుతూ మన గ్రామంలో ప్రజలకు ఏ చిన్న చితక ఆరోగ్య సమస్యలు వచ్చిన రాత్రి పగలు తేడా లేకుండా ఇంటి వరకు వెళ్లి వారి బాగోగులు చూసి ప్రథమ చికిత్స చేస్తూ గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని, పేద మధ్య తరగతి కుటుంబాలు పెద్ద ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఆర్.ఎం.పి,పి.ఎం.పి డాక్టర్స్ వారికి వైద్యం చేసి ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. అంతే కాకుండా కరోనా విపత్కర కాలంలో కూడా భయపడకుండా ప్రజల బాగోగులు చూసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ అండగా నిలిచారని అన్నారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల వచ్చే క్యాన్సర్, ఇతర వ్యాధుల గురించి వివరించి, ప్లాస్టిక్ వాడకుండా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల జయ, ఎం ఎల్ హెచ్ పి గణేష్,ఏఎన్ఎం భవాని, ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు,మామిడాల వరప్రసాద్, మద్దెనపల్లి నాగేష్, దోస సురేష్,మహేష్, సెమీ పురుషోత్తం, నరసయ్య, మధు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

